# అథర్వశిఖోపనిషత్తు

– డా. పీసపాటి వేంకటనాగ నరసింహ మారుతి

**ఉపోద్ఘాతము :**

ఓంకారము యొక్క పరమార్థమై ఉన్నవాడు, ఓంకారముయొక్క పరాకాష్ఠగా ప్రకాశించువాడు, తురీయమునకే తురీయముగా త్రిపాదులైనట్టి ఆత్మారాముని శరణువేడుచున్నానను ప్రార్థనాపూర్వకముగా అథర్వశిఖోపనిషత్తు ఆరంభమగుచున్నది.

ఒకనాడు మునిశ్రేష్ఠులగు పైప్పలాదుడు, అంగీరసుడు, సనత్కుమారాదులు ఆత్మజ్ఞానాధ్యయన సముత్సాహులై ధ్యానవైభవము గురించి తెలుసుకోవలెనను ఉద్దేశ్యంతో, భక్తిప్రపత్తులతో ప్రజ్ఞావంతుడు అగు అథర్వణమహర్షివద్దకు వచ్చి ప్రదక్షిణ నమస్కారములు సమర్పించి ఈవిధంగా ప్రశ్నించిరి. సృష్టికర్తయగు బ్రహ్మ సృష్ఠికి పూర్వం దేనిని ధ్యానం చేసి సృష్టికి ఉపక్రమించెను? ధ్యానము అనగా ఏమి? ధ్యానమునకు ఉపక్రమించునపుడు ఏది ధ్యేయముగా ఉండాలి? ఎలా ధ్యానించాలి? ధ్యానమునకు సాధనము ఏది? అసలు ధ్యానించువాడెవ్వడు? ధ్యానింపబడునది ఏది? ధ్యాత–ధ్యేయముల పరస్పర సంబంధము ఎట్టిది ?

మహర్షులు వేసిన ప్రశ్నలు విన్న అథర్వమహర్షి మిక్కిలి ఆనందించి ఈవిధముగా సమాధానము చెప్పెను. మొదట సృష్టికి ముందు ఏది సత్స్వరూపమై, అఖండమై ఉన్నదో అదియే ధ్యానరూపము. ధ్యానింపబడవలసిన ధ్యేయము కూడా అదే. ధ్యానించువాడు కూడా అదియే. దానినే వేదములు ఓం అను సంజ్ఞతో వ్యవహరిస్తూ, దానినే ఉపదేశిస్తున్నాయి. సత్యమును ధ్యానముచే దర్శిస్తున్న బ్రహ్మజ్ఞులచే మొట్టమొదటగా ఉపదేశింపబడినది ఆత్మతత్వార్థసంజ్ఞ అగు ఓంకారమే. అదియే ధ్యానవస్తువు. అదియే ప్రణవోపాసన, ఆత్మోపాసన కూడా. ఇప్పుడు

నిర్వర్తించబడవలసినది అట్టి ప్రణవోపాసనధ్యానములే. పరంబ్రహ్మమే ఓంకార ప్రణవముయొక్క ఉద్ధేశ్యార్థము. ఓంకారముయొక్క నాలుగు పాదములు నాలుగు వేదములు. నాలుగు పాదములతో కూడిన ప్రణవాక్షరము పరబ్రహ్మస్వరూపము (అ+ఉ+మ+ అర్ధమాత్ర). ప్రణవముయొక్క మొదటి మాత్ర "అ"కారము. "అ"కారమునకు భౌతికము పృథివి. ఇది ఋక్కులతో కూడి ఉన్నట్టి ఋగ్వేదరూపము. అధిదేవత బ్రహ్మ, పితృదేవతలు అష్టవసువులు, ఛందస్సు గాయత్రి, అగ్నిగార్హపత్యాగ్ని. ప్రణవముయొక్క రెండవ మాత్ర "ఉ" కారము. ఉకారముయొక్క భౌతికము అంతరిక్షము(ఆకాశము). ఇది యజుస్సులతో కూడిన యజుర్వేదరూపము. దీని అధిదేవత విష్ణువు, పితృదేవతలు ఏకాదశ రుద్రులు, ఛందస్సు త్రిష్టుప్, యజ్ఞాగ్ని దక్షిణాగ్ని. ప్రణవముయొక్క మూడవ మాత్ర "మ"కారము. మకారమునకు భౌతికము ద్యులోకము (స్వర్గము). ఇది సామగానములతో కూడిన సామవేదరూపము. దీని అధిదేవత రుద్రుడు, పితృదేవతలు ద్వాదశాదిత్యులు, ఛందస్సు జగతీ, యజ్ఞాగ్ని ఆవహానీయాగ్ని. ప్రణవంయొక్క చివర నాలుగవది "అర్ధమాత్ర". అర్ధమాత్ర భౌతికము సోమలోకము. ఇది ఓంకారోచ్చారణ ఉపసంహారణ, మౌనరూపము. అథర్వణ మంత్రములతో కూడిన అథర్వణవేదరూపము. యజ్ఞాగ్ని సంవర్త కాగ్ని(ప్రళయాగ్ని). ఇద్దాని విరాట్టు మరుత్తులు, ఏక ఋషి భాస్వతి అని పిలువబడుచున్నది. అకార, ఉకార, మకారముల చివర అతిసూక్ష్మమై ఉండే ఈ అర్ధమాత్రయే నాదస్వరూపము, నాదోపసంహార మౌనరూపము కూడా. అ శబ్ద ప్రథమమాత్రయొక్క వర్ణము రక్తపీతా అనగా ఎరుపు, మహత్(శక్తి) స్వర్ణకాంతి, అధిదేవత బ్రహ్మదేవుడు. రెండవదగు ఉ మాత్రయొక్క రంగు నలుపు, శక్తి విద్యుత్కాంతి, అధిదేవత శ్రీవిష్ణుమూర్తి. మూడవదగు మ మాత్రయొక్క రంగు శుభాశుభములను ఏకముచేయు తెలుపు, శక్తి శుక్లవర్ణము, అధిదేవత రుద్రమూర్తి. నాలుగవదగు అర్ధమాత్ర అనగా కేవల శబ్దముగా చివరిలో పలుకబడినది. దాని రంగు విద్యున్మతీ, శక్తి అన్ని రంగులు కలసియున్నట్టి సూర్యకాంతివర్ణము, అధిదేవత జీవాత్మకు సాక్షి, నియామకుడగు పురుషుడు. మనము

ధ్యానింపతగినది, ధ్యానింపవలసినది బ్రహ్మ-విష్ణు-రుద్ర-పరమపురష దైవత్యములు కలిసిన ఓంకారము. ఇది నాలుగు అక్షరములు కలిగనది. నాలుగు శీర్షములు(జాగ్రత్, స్వప్న, సుషుప్తి, తురీయములు) కలిగియున్నట్టిది. దాని సూక్ష్మము అర్ధమాత్ర. స్థూలమైనప్పుడు 1. హ్రస్వము, 2. దీర్ఘము, 3. ప్లుతము అని చెప్పబడుతోంది. ఆవిధంగా త్రిమాత్రలు మరియు చతుర్థమాత్రగల ప్రణవమును క్రమముగా ఉచ్చరిస్తూ ఉపాసించాలి. నాలుగవసారి ఐదుమాత్రల ప్రణవోచ్చారణ ఉచ్చరింపబడాలి. ఈ రీతిగా ఉచ్చరించువానికి, ఉపాసించువానికి పరమశాంతస్వరూపము, సమస్తము తానే అయిన ఆత్మస్వరూపమైన ఆత్మజ్యోతి అనుభవరూపముగా ప్రకాశమానము కాగలదు. ఉచ్చరించిన మాత్రముననే ఊర్ధ్వరూపమగు పరమపదమునకు తీసుకొనిపోవుచున్నది. కావుననే ఓంకారము అని అనబడుచున్నది. ఓం అనగా ప్రళయము, ప్రణవము, తారము, తురీయము, విష్ణువు, బ్రహ్మ, ప్రకాశము, వ్యాపీ, మహేశ్వరుడు. అదియే ఆత్మ. ప్రాణతత్త్వముతో సహా సమస్తము లయించునది అగుచున్నది కావున ప్రళయము అని పిలువబడుచున్నది. ఓంకారోచ్చారణ సకలప్రాణులను పరమాత్మయందు చేర్పించుచున్నది కాబట్టి ప్రణామయతి ఇతి ప్రణవమ్ అని వర్ణించబడుచున్నది. సర్వదేవతలకు, వేదములకు అనగా తెలియబడే సర్వ విషయములకు ఉత్పత్తిస్థానము అయి ఉన్నది ప్రణవము. సమస్తదేవతలు ప్రణవస్వరూపులే. సర్వదుఃఖ భయములనుండి శాశ్వతముగా తరింపజేస్తున్నది కనుక తారము. సంతారయతి ఇతి తారణాత్ తారమ్.

సర్వదేవతలు ఎక్కడ సంవిశంతము, విశ్రామము, ప్రశాంతత పొందుచున్నారో ఆ స్థానమే విష్ణువు అనబడుతోంది. ఓంకారమే విష్ణువు. సకలప్రాణులు ఎచట సృష్టించబడుచున్నారో ఆ స్థానమే బ్రహ్మ. ఓంకారమే బ్రహ్మ. సకలజీవరాశుల హృదయమునందు దీపమువలే సర్వదా ప్రకాశించుటచేత ఓంకార తత్త్వము ప్రకాశము అని వ్యవహరింపబడుచున్నది. ఓం సత్స్వరూపంగా సర్వదేహములలోను

ప్రకాశించుటచేత విద్యుత్ అని వర్ణించబడుతోంది. సర్వదిక్కులయందు అంతర్యామిగా ప్రవేశించునదై  అంతటా వ్యాపించి ఉండుటచేత మహాదేవుడుగా వర్ణించబడుచున్నది. ఓంకారముయొక్క మొదటి మాత్ర జాగృత్, రెండవమాత్ర స్వప్నము, మూడవ మాత్ర సుషుప్తి, నాలుగవ మాత్ర తురీయము. ఒక్కొక్క మాత్ర తదితర మాత్రలయందు లయించుచున్నది. సర్వేంద్రియ-ఇంద్రియ విషయముల సంస్థానము అవటంచేత, సమస్తము తన ధారణ కావడం చేతను బ్రహ్మమును తురీయము అని కూడా వ్యవహరించుచున్నారు. మనస్సుచే చేయు ఆత్మధ్యానముయొక్క రూపమే విష్ణువు. ధ్యాని కూడా విష్ణువే. ప్రాణములను , మనస్సును ఇంద్రియములతో  సహా ఆత్మయందు స్థాపించు ధ్యాసగలవాడే రుద్రుడు. విశేషముగా ఈశానుని ధ్యానము చేయుటచే ఆ ధ్యాని ఈశానుడు అగుచున్నాడు. బ్రహ్మ, విష్ణువు, రుద్రుడు, ఇంద్రుడు.... వీరందరూ కూడా సకారణులు.  ఈ సర్వసృష్టికి  ముందే ఉన్నట్టి ఓంకార సంజ్ఞాతత్వమునకు పుట్టుకయే లేదు. సమస్తకారణములకు కారణమైనవాడు, సర్వసృష్టులు తనయొక్క సంపదయే అయినవాడు, సర్వేశ్వరుడు, శంభుడు, ఓంకారుడు అగు పరమాత్మయే ధ్యేయవస్తువు.

ఈవిధముగా సర్వాత్మకుడు, సర్వతత్త్వస్వరూపుడు అగు పరమాత్మను ఒక్కక్షణము ధ్రువముగా ధ్యానించువాడు 100 క్రతువులను 74సార్లు నిర్వర్తించిన ఫలమును పొందును. ఓంకారధ్యానము చేయువాడు సమగ్రముగా ప్రణవ స్వరూపమును తెలుసుకొనుచున్నాడు. ఓ మునిశ్రేష్ఠులారా! బ్రహ్మ మానసపుత్రులారా! సర్వమును త్యజించి ఏకస్వరూపుడగు శివపరమాత్మనే ధ్యేయముగా కలిగి ఉండెదరుగాక. ఈ సమస్తము ఓంకార స్వరూపమే అని త్రోవచూపు ఈ అథర్వశిఖోపనిషత్తును పఠించి అర్థం చేసుకొను ద్విజుడు జనన-మరణ-గర్భవాస దుఃఖముల నుండి విముక్తుడు అగుచున్నాడు. ఈ తత్త్వమును తెలిసిన ద్విజుడు గర్భావాస దుఃఖము మరల పొందక కైవల్యము పొందుచున్నాడు.

స్వస్తి

# అథర్వశిఖోపనిషత్

శ్లో. ఓంకారార్థతయా భాతం తుర్యోంకారాగ్రభాసురం ।
తుర్యతుర్యంత్రిపాద్రామం స్వమాత్రం కలయేఽన్వహం ॥

ఓం భద్రం కర్ణేభిః శృణుయామ దేవాః భద్రం పశ్యేమాక్షభిర్యజత్రాః ।
స్థిరైరంగైస్తుష్టువాంసస్తనూభిర్వ్యశేమ దేవహితం యదాయుః ।
స్వస్తి న ఇంద్రో వృద్ధశ్రవాః స్వస్తి నః పూషా విశ్వవేదాః ।
స్వస్తి నస్తార్క్ష్యో అరిష్టనేమిః స్వస్తి నో బృహస్పతిర్దధాతు ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**అథ అథర్వశిఖోపనిషత్ ప్రారంభః**

ఓం పిప్పలాదోఽఙ్గిరాః సనత్కుమారశ్చాథర్వణమువాచ భగవన్కిమాదౌ ప్రయుక్తం ధ్యానం ధ్యాయి తవ్యం కిం తద్ధ్యానం కో వా ధ్యాతా కశ్చ ధ్యేయః ।

అథైభ్యోథర్వా ప్రత్యువాచ ।

ఓమిత్యేతదక్షరమాదౌ ప్రయుక్తం ధ్యానం ధ్యాయితవ్యమిత్యేతదక్షరం పరం బ్రహ్మాస్య పాదాశ్చత్వారో వేదాశ్చతుష్పాదిదమక్షరం పరం బ్రహ్మ ।

పూర్వాస్య మాత్రా పృథివ్యకారః స ఋగ్భిరృగ్వేదో బ్రహ్మా వసవో గాయత్రీ గార్హపత్యః ।

ద్వితీయాంతరిక్షం స ఉకారః స యజుభిర్యజుర్వేదో విష్ణురుద్రాస్త్రిష్టుబ్దక్షిణాగ్నిః ।

తృతీయః ద్యౌః స మకారః స సామభిః సామవేదో రుద్రా ఆదిత్యా జగత్యాహవనీయః ।

యావసానేఽస్య చతుర్థ్యర్ధమాత్రా సా లుప్తమకారః సోఽథర్వణమంత్రైరథర్వవేదః సంవర్తకోఽగ్నిర్మరుత ఏకఋషీ భాస్వతీ స్వభా । ప్రథమా రక్తా బ్రాహ్మీ బ్రహ్మదేవత్యా । ద్వితీయా శుభా శుక్లా రౌద్రీ రుద్రదేవత్యా । తృతీయా కృష్ణా విష్ణుమతీ విష్ణుదేవత్యా ।

చతుర్థీ విద్యున్మతీ సర్వవర్ణా పురుషదైవత్యా । స ఏష హ్యోంకారశ్చతురక్షరశ్చతుష్పా-
దశ్చతుః శిరశ్చతుర్థ్యర్థమాత్రః స్థూలమేతద్ధ్రస్వదీర్ఘప్లుత ఇతి ॥ ॥ 1 ॥

ఓం ఓం ఓం ఇతి త్రిరుక్త్వా చతుర్థః శాంత ఆత్మాప్లుతప్రయోగే న సమమిత్యాత్మజ్యోతిః । సకృదావర్త్యా ఓం స ఏష సర్వాన్ప్రాణాన్ సకృదుచ్చారితమాత్రః । స ఏష హ్యూర్ధ్వముత్క్రామయతీత్యోంకారః ।

ప్రణవః సర్వాన్ప్రాణాన్ ప్రణామయతి । నామయతి । చేతస్మాత్ ప్రణవః ।

చతుర్ధావస్థిత ఇతి వేదదేవవేదయోనిః నిర్దేయాశ్చేతి సంధత్త సర్వేభ్యో దుఃఖభయేభ్యః సంతారయతీతి తారణాత్తాని సర్వాణీతి విష్ణుః । సర్వాన్ జయతి బ్రహ్మాబృహత్సర్వకారణాని సంప్రతిష్ఠాప్య ధ్యానాద్విష్ణు ర్మనసి నాదాంతే పరమాత్మని స్థాప్య ధ్యేయమీశానం ప్రద్ధ్యాయంతీశా వా సర్వమిదం ప్రయుక్తం। బ్రహ్మావిష్ణురుద్రేంద్రాః సంప్రసూయంతే సర్వాణి చేంద్రియాణి సహ భూతాని కరణం సర్వ మైశ్వర్యం సంపన్నం శివమాకాశం మధ్యే ధ్రువస్థం । బ్రహ్మా విష్ణుశ్చ రుద్రశ్చ ఈశ్వరః శివ ఏవ చ । పంచధా పంచదేవత్యః ప్రణవః పరిపఠ్యతే । తత్రాధికం క్షణమేకమాస్థాయ ఋతుశతస్యాపి ఫలమవాప్నోతి । కృత్స్నమోంకారగతం చ సర్వజ్ఞానేన యోగధ్యానానాం శివ ఏకో ధ్యేయః శివంకరః సర్వమన్యత్ప రిత్జ్యైతామధీత్య ద్విజో గర్భావాసాన్ముచ్యతే గర్భావాసాన్ముచ్యత ఇతి ।

[బృహయతీతి బ్రహ్మా । సర్వేభ్యోఽన్తస్థానేభ్యో ధ్యేయేభ్యః
ప్రదీపవత్ప్రకాశయతీతి ప్రకాశః । ప్రకాశేభ్యః సదోమిత్యంతః శరీరే
విద్యుద్వద్ద్యోతయతి ముహుర్ముహురితి విద్యుద్వత్ప్రతీయాద్దిశం దిశం భిత్త్వా
సర్వాంల్లోకాన్వ్యాప్నోతి వ్యాపయతీతి వ్యాపనాద్వ్యాపీ మహాదేవః ॥ ॥ 2 ॥

పూర్వాస్య మాత్రా జాగర్తి జాగరితం ద్వితీయా స్వప్నం తృతీయా
సుషుప్తిశ్చతుర్థీ తురీయం మాత్రా మాత్రాః ప్రతిమాత్రాగతాః
సమ్యక్సమస్తానపి పాదాంజయతీతి స్వయంప్రకాశః స్వయం బ్రహ్మా

భవతీత్యేష సిద్ధికర ఏతస్మాద్ధ్యానాదౌ ప్రయుజ్యతే । సర్వ కరణోపసంహారత్వాద్ధార్యధారణాద్బ్రహ్మ తురీయం । సర్వకరణాని మనసి సంప్రతిష్ఠాప్య ధ్యానం విష్ణుః ప్రాణం మనసి సహ కరణైః సంప్రతిష్ఠాప్య ధ్యాతా రుద్రః ప్రాణం మనసి సహకరణైర్నాదాంతే పరమాత్మని సంప్రతిష్ఠాప్య ధ్యాయీతేశానం ప్రధ్యాయితవ్యం సర్వమిదం బ్రహ్మవిష్ణురుద్రేంద్రాస్తే సంప్రసూయంతే సర్వాణి చేంద్రియాణి సహ భూతైర్న కారణం కారణానాం ధ్యాతా కారణం తు ధ్యేయః సర్వైశ్వర్యసంపన్నః శంభురాకాశమధ్యే ధ్రువం స్తబ్ధ్వాధికం క్షణమేకం క్రతుశతస్యాపి చతుఃసప్తత్యా యత్ఫలం తదవాప్నోతి కృత్స్నమోంకారగతిం చ సర్వధ్యానయోగజ్ఞానానాం యత్ఫలమోంకారో వేద పర ఈశో వా శివ ఏకో ధ్యేయః శివంకరః సర్వమన్యత్పరిత్యజ్య సమస్తాథర్వశిఖైతామధీత్య ద్విజో గర్భవాసాద్విముక్తో విముచ్యత ఏతామధీత్య ద్విజో గర్భవాసాద్విముక్తో విముచ్యత ఇత్యోంసత్యమిత్యుపనిషత్ ॥ ॥ 3 ॥]

ఓం భద్రం కర్ణేభిః శృణుయామ దేవాః భద్రం పశ్యేమాక్షభిర్యజత్రాః ।
స్థిరైరంగైస్తుష్టువాంసస్తనూభిర్వ్యశేమ దేవహితం యదాయుః ।
స్వస్తి న ఇంద్రో వృద్ధశ్రవాః స్వస్తి నః పూషా విశ్వవేదాః ।
స్వస్తి నస్తార్క్ష్యో అరిష్టనేమిః స్వస్తి నో బృహస్పతిర్దధాతు ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**ఇతి అథర్వవేదీయ అథర్వశిఖోపనిషత్సమాప్తః**